# 4. ప్రణాళికల విజయాలు – అపజయాలు




**భారత ప్రణాళికా సంఘం**

1. ప్రణాళికా సంఘం స్థాపించబడిన సంవత్సరం **1950.**
2. ప్రణాళికా సంఘం అధ్యక్షుడు **ప్రధాన మంత్రి.**
3. **1951** సంవత్సరంలో భారత ప్రణాళిక వ్యవస్థ ప్రారంభమైంది.
4. ప్రణాళికల మూల సూత్రము **సమ సమాజ స్థాపన.**
5. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలం **1951– 1956.**
6. మొదటి ప్రణాళికలో **వ్యవసాయమునకు** అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు.
7. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలం **1956–1961.**
8. భారీ పరిశ్రమల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గల ప్రణాళిక **రెండవ పంచవర్ష ప్రణాళిక.**
9. స్వయం సమృద్ధి సాధించడం **మూడవ పంచవర్ష ప్రణాళిక** ప్రధాన లక్ష్యం.
10. భారత్, చైనా యుద్ధం జరిగిన సంవత్సరం **1962.**
11. **చైనా, పాకిస్థాన్** యుద్ధాల వల్ల **4 వ** పంచవర్ష ప్రణాళికను అమలు పరచలేదు.
12. పేదరిక నిర్మూలన (గరీబీ హఠావో) పథకం **4**వ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం.

13 గరీబీ హఠావో పథకమును **శ్రీమతి ఇందిరా గాంధీ** ప్రవేశ పెట్టెను.

14. 5వ పంచవర్ష ప్రణాళిక నిర్దిష్ట లక్ష్యాలు **పేదరిక నిర్మూలన మరియు స్వయం సమృద్ధి.**
15. రెండు సార్లు ప్రవేశపెట్టబడ్డ పంచవర్ష ప్రణాళిక **ఐదవ పంచవర్ష ప్రణాళిక**
16. హరిత విప్లవం **6వ** ప్రణాళికా కాలంలో అమలు పరచారు.
17. **ఉపాధి, ప్రాథమిక విద్య, జనాభా నియంత్రణ, అవస్థాపన రంగాలను దృఢపరచడం** 8వ ప్రణాళిక లక్ష్యాలు.
18. 9వ పంచవర్ష ప్రణాళికా కాలంలో లక్ష్యంగా పెట్టుకున్న పెరుగుదల **7** శాతం.
19. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సంవత్సరం **1991.**
20. **నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, ఆదాయ అసమానతలు తగ్గించ లేకపోవడం** ప్రణాళికల ఆపజయాలు.
21. జాతీయ ఆదాయం పెరిగితే **జీవ ప్రమాణస్థాయి** పెరుగుతుంది.
22. పేదరిక నిర్మూలన పూర్తిగా **2005** సంవత్సర నాటికి సాధించాలని నిర్ణయించారు.
23. రిజర్వు బ్యాంకును స్థాపించిన సంవత్సరం **1935.**
24. ప్రస్తుతం స్థూల జాతీయోత్పత్తి అభివృద్ధి రేటు **9%.**
25. ప్రస్తుతం మనం 12 (2012–17) ప్రణాళికలో ఉన్నాము.



**మాంటెక్ సింగ్ అహ్లూవాలియా** **మన్మోహన్ సింగ్**






**భారత పాకిస్తాన్ యుద్ధం -1965**

## ప్రశ్నలు – జవాబులు

**1. ప్రణాళికల యొక్క ప్రధాన లక్ష్యమేమిటి?**

జ. **ప్రణాళికల యొక్క ప్రధాన లక్ష్యం:**

1. దేశ ప్రజల జీవన ప్రమాణమును వృద్ధి చేయడం.
2. సమ సమాజ స్థాపన.



**భారత పాకిస్తాన్ యుద్ధం -1971**

**2. ఆర్థిక ప్రణాళిక అంటే ఏమిటి?**

జ. **ఆర్థిక ప్రణాళిక**

నిర్దిష్ట కాల పరిమితిలో నిర్ణయించుకొన్న లక్ష్యాలను సాధించడానికి హేతుబద్ధంగా తయారు చేసుకున్న యంత్రాంగం, వ్యూహాలను ఆర్థిక ప్రణాళిక అందురు.

**3. ఎనిమిదవ పంచ వర్ష ప్రణాళిక కాలం ఏది? లక్ష్యాలేవి?**

జ. ఎనిమిదవ పంచ వర్ష ప్రణాళిక కాలం 1992–97.

**లక్ష్యాలు:**

1. ఉపాధి కల్పన.
2. జనాభా నియంత్రణ.
3. విద్య.
4. త్రాగునీరు.
5. అవస్థాపనా సౌకర్యాల కల్పన.
6. జాతీయాదాయం పెరుగుదల.



**పారిశ్రామిక విప్లవం**



**inequalities in income and wealth**

K. S. BOOKS BY K. SURESH - 9441775926
KS BOOKS

**4. ప్రణాళికల సాధారణ, నిర్దిష్ట లక్ష్యాల్ని వివరించండి?**






**జ) ప్రణాళికల సాధారణ లక్ష్యాలు:**

1. జాతీయ ఆదాయాన్ని మెరుగుపరచడం.
2. జీవన ప్రమాణాన్ని పెంచటం .
3. పారిశ్రామికరణను వేగవంతం చేయడం.
4. ఉపాధి అవకాశాలను పెంచటం.
5. ఆదాయ అసమానతలు తగ్గించడం.
6. పేదరిక నిర్మూలన.
7. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం.
8. స్వయం సమృద్ధిని సాధించడం.
9. జనాభా నియంత్రణ.
10. అక్షరాస్యతను పెంచడం.






**ప్రణాళికల నిర్దిష్ట లక్ష్యాలు:**

| | | |
|---|---|---|
| 1. మొదటి పంచవర్ష ప్రణాళిక | (1951–1956) | –వ్యవసాయరంగం అభివృద్ధి. |
| 2. రెండవపంచవర్ష ప్రణాళిక | (1956–1961) | –పారిశ్రామికరంగం అభివృద్ధి. |
| 3. మూడవ పంచవర్ష ప్రణాళిక | (1961–1966) | –స్వయం సంమృద్ధి. |
| 4. నాలుగవ పంచవర్ష ప్రణాళిక | (1969–1974) | –పేదరిక నిర్మూలన. |
| 5. ఐదవ పంచవర్ష ప్రణాళిక | (1974–1979) | –పేదరిక నిర్మూలన మరియు స్వయం సంమృద్ధి. |
| 6. ఆరవ పంచవర్ష ప్రణాళిక | (1980–1985) | –పేదరిక నిర్మూలన మరియు స్వయం సంమృద్ధి. |
| 7. ఏడవ పంచవర్ష ప్రణాళిక | (1985–1990) | –ఆహార ఉత్పత్తి |
| 8. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక | (1992–1997) | –మానవ వనరుల అభివృద్ధి. |
| 9. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక | (1997–2002) | –సామాజిక న్యాయం. |
| 10. పదవ పంచవర్ష ప్రణాళిక | (2002–2007) | –ప్రాంతీయ అసమానతలు తగ్గించడం. |
| 11. పదకొండవ పంచవర్ష ప్రణాళిక | (2007–2012) | –వ్యవసాయ సామాజిక రంగాల అభివృద్ధి. |
| 12. పన్నెండవ పంచవర్ష ప్రణాళిక | (2012–2017) | – పేదరిక నిర్మూలన, అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధి. |

**5. ప్రణాళికల విజయాలను , అపజయాల్ని పేర్కొనండి ?**

జ) **a. ప్రణాళికల విజయాలు :**

1. వ్యవసాయరంగం అభివృద్ధి చెందింది.
2. పారిశ్రామికంగా అభివృద్ధి జరిగింది.
3. స్వయం సంమృద్ధి సాధించగలిగాము.
4. ఆహార ఉత్పత్తి పెరిగింది. మానవ వనరుల అభివృద్ధి సాధించాము.
5. సామాజిక న్యాయం సాధించగలిగాము.
6. ప్రాంతీయ అసమానతలు తగ్గించగలిగాము.
7. వ్యవసాయ సామాజిక రంగాల అభివృద్ధి సాధించగలిగాము.
8. నీటిపారుదల, రవాణా, విద్యుత్ సౌకర్యాలు పెరిగాయి.
9. జాతీయాదాయం పెరిగింది.
10. అక్షరాస్యతా శాతం పెరిగింది.
11. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని సాధించాము.
12. కలరా, మశూచి, వంటి వ్యాధుల్ని నిర్మూలించగలిగాము.
13. వనురులు సక్రమంగా వినియోగించబడ్డాయి.
14. ప్రభుత్వ రంగం బలపడింది. పొదుపు, పెట్టుబడులు పెరిగాయి.



**పొదుపు**



**పెట్టుబడి**

**b. ప్రణాళికల అపజయాలు:**

1. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు విజయవంతం కాలేదు.
2. సమాజంలో ఆదాయ అసమానతలు అలాగే ఉన్నాయి.
3. భూ సంస్కరణలు సక్రమంగా అమలుకాలేదు.
4. జనాభా పెరుగుతూనే వుంది.
5. నిరక్షరాస్యత ఇంకా పూర్తిగా తొలగిపోలేదు.
6. నిరుద్యోగం పెరుగుతూనే ఉంది.
7. ధరలు పెరుగుతూనే ఉన్నాయి.
8. ప్రాంతీయ అసమానతలు నిర్మూలించబడలేదు.



**Science And Technology**